"గురూజీ" అన్నాడు గుర్నాథం వినయంగా.

ఏమిటన్నట్లు చూశాడు గురూజీ!

మనవాడొకడు ఆపదలో ఉన్నాడు..." అని ఆగిపోయాడు గుర్నాథం.

'వాడి సీరియల్ నెంబరెంత?" అన్నాడు కాఫీ కప్పు ఖాళీచేసి కర్చీఫ్‌తో పెదవులు తుడుచుకుంటున్న గురూజీ ఆ ప్రశ్నకి కాస్త తబ్బిబ్బయి నటగుపించాడు ఆఖరికి 'వాడింకా మన బృందంలోకి ఎన్‌రోల్ కాలేదు గురూగారూ!' అన్నాడు చల్లకొచ్చి ముంత దాయట మెందుకన్న ధోరణిగా గుర్నాథం.

'గుర్నాథం! నీకు తెలీనిదేముంది? ఈ రోజుల్లో బారిష్టరు చదివిన లాయర్లు, ఐ. సి. యస్. చదివిన కలెక్టరు ఎలా కరువైనారో అంత కరువొచ్చి పడింది గురూజీ ఉద్యోగాలకి. దీహారు కరువు లాంటి దైనా వచ్చేలేదు. గట్టిగా వర్షాలు పడితే మామూలయ్యే కరువది కానీ యిది అలాంటిది కాదే! ఎంత లేదన్నా నా శిష్యబృందంలో కెల్లా అగ్రజివి. నాకు కుడిభుజంలాంటి వాడివి. నా కష్ట సుఖాలు నీకేగద తెలిసేది?

విన్నగాక మొన్న చలపతిగాడు 'చచ్చిపోతున్నాను దేవుడోయ్' అని వెర్రికేకలు పెట్టి నటరాజ నృత్యం చేస్తే వాడి ప్రేమ పైత్యానికి విసుగుపుట్టి ప్రియదర్శినికి పరిచయం చేశాము నానా అగచాట్లూ పడి ఆ పని సాధిస్తే యింతవరకూ మన మొహమేమన్నా మళ్ళీ చూశాడా? ప్రేయసితో బాటు 'క్లియోపాత్ర' సినిమా బాల్కనీలో అగుపించి చూడనట్లు మొహం చాటు చేసుకుని అవిడగారితో అయిదు పైసల ఖరీదు చేయని జోక్సు కట్‌చేస్తు నవ్వేయసాగాడు...ఆ! ఇదీవరస, నాకు చివరి భగ్న ప్రేమికుల మీద విరక్తి కలుగుతుందోయ్!" అని ఊరుకున్నాడు గురూజీ.

'గుర్నాథం' గురువుగారికో సిగరెట్టిచ్చి తానొకటి నోట్లో పెట్టుకుని రెంటినీ వెలిగించాడు గట్టిగా ఓ దమ్ములాగి "సర్వేజనా సుఖినో భవంతు' అన్నారు మీలాంటి పెద్దలు. పరోపకారార్థమిదం శరీరమ్' అనే ఆర్యోక్తి ఉండనే ఉన్నది. కాబట్టి కేశవరావు కేసు మీరు టేకప్ చేయాలని న్యాయం తరపున అర్థిస్తున్నాను. కాదనకండి" అన్నాడు 'గుర్నాథం' గురూగారికేసిచూస్తూ

'గురూజీ మౌనంగా ఊరుకున్నాడు. తాపీగా ధూమపానం చేస్తూ.

"ఒన్‌బై త్రీ స్ట్రాంగ్‌కాఫీ .. సాదాపెసర... ఒకగారె సాంబారు..." అన్న కేకలు వినిపిస్తున్నాయి సర్వర్ల నోటివెంట వాటిని వింటుంటే గురూజీ కెందుకో నవ్వొచ్చింది జీవితాలెంత అధ్వాన్నంగా తయారైనాయి? పూర్వం ఒన్‌బైటూ కాఫీ ఉండేది. ఇపుడు యింకో మెట్టు

# వాంటెడ్ సర్జన్




కొడూరి రవీంద్ర_త్రివిక్రమ్

# పాతఅచ్చులో కొత్తకథ

## తాటాకు చప్పుళ్లు

భారతఖండంలో మునీశ్వరుణ్ని ముందనం చేయించుకుని మునీశ్వరుణ్ణాగే నటిస్తున్న ఒక మహాకాయం మేరుపర్వత



ప్రాంతాన్ని ... ఆ మహాకాయం గల మహర్షిలాంటి వాడికి తన నెత్తిమీద కాపురంచేస్తూ భరతఖండంలోవున్న కోయిల కులాన్ని ఏలుతున్న ఆడకోయిల కూతలు కర్ణకఠోరంగా వినిపించాయి.

భరతదేశం మహర్షులదేశం. సహనం. సమత సహనశీలత్వం యివన్నీ పుష్కలంగాగల కొన్నదేశం. ఒకముని తపస్సుని భంగం చేసిన కాకి ముని కోపానికి మాడి మసై పోయినవైనాలు జరిగినదేశం. మహర్షిలాటి మనవాడికి ఆ 'పిట్టకథ' తెలుసు. అది కాస్త నెమరువేసుకుని కోయిలవంక తీక్షణంగా చూశాడు.

కోయిల బెదరలేదు. చెదరలేదు.

మునిగారు తన కోపాన్ని రెట్టించి ... కురిపించాడు ఈ కోయిల మూలంగా శాంతిజీవనం నాశనమైపోతోం దని గర్జించాడు.

కోయిల కోయిల కంఠంతో నవ్వింది. పక్కు పక్కు నవ్వింది. తన కోపానికి మాడిపోని కోయిలనుచూసి మునీశ్వరుడికి కోపం వచ్చింది. 'ఇలాటి ధర్మద్రోహులు అవినీతి పరులు వుండటం మూలాన్నే మంత్రాలకు శక్తులకు విలువ లేకుండా పోయిం' దన్నాడు.

పక్కనేవున్న తాటాకు చప్పుడుచేశాడు కోయిల నవ్వింది. పికస్వరంతో పలికింది 'తాటాకు చప్పుళ్లకు కోయిలలు బెదరవు అన్నది కుందేలు పోజుపెట్టి.

ఎక్కింది. డబుల్‌రోస్టు మసాలా పెసర కేకలు అదివరకటంత విచ్చలవిడిగా విన్పించటంలా! ఒకగారె...సాంబారుతో పొట్టనింపటానికి తావ త్రయపడుతున్నారు జనం. సాధ్యమవకపోతే రెండు గ్లాసులపాళ్ళు ఉండనే ఉన్నాయి!

'దేశం ఎందుకో నాశనం అయిపోతోంది! మనిషి సాలెగూట్లో ఈగలా చిక్కిపోతున్నాడు..." గురూజీ ఆలోచనలు ఆగలేదు. ఇంకా ఇంకా, ముందుకు వెళ్ళాయి. వెనకటి రోజుల్లో, తను కాలేజీలో చదివే రోజుల్లో గురూజీ పదవి కెంత పట్టువాటు వుండేది? అందరికీ అంత తేలిగా గురూజీ పోస్టుపోలియో దొరికేదా? దానికి కావలిసిన హంగులు వేరే వుండాయి. గురూజీ అయ్యే కుర్రాడికి వయసుగా - అందరినీఆకర్షించే అందం, ఎవరినీ నొప్పించని వాక్చాతుర్యం కథఅడ్డం తిరిగితే అవతలివాడిని అరవటానికి ఓపిక లేనిరీతిలో చిత్రాగంగల దేహదార్ఢ్యం ఎక్స్‌ట్రా, ఎక్స్‌ట్రా అవుసరం అయ్యేవి వీటన్నింటినీ మించి కాస్త మనోనిగ్రహం. సానుభూతి కూడా అవుసరం.

"ఫలానా అమ్మాయి నా హృదయాన్ని 'రాబ్' చేసే గురూగారూ' అని గుండె బాదుకుంటున్న మనిషెవరన్నా మొరపెట్టుకుంటే. నిజంగా ఆ అమ్మాయిలో అంతటి అసమాన సౌందర్యమేఉంటే గురూగారుకూడా హృదయాన్ని గులాబీ పువ్వులా అర్పించేయగూడదు. ఇది మనోనిగ్రహానికి సంబంధించిన విషయం.

రెండో విధంలో - ఆమె, యీ గురూజీ మధ్యవర్తిత్వానికి నవ్వి దమయంతి పోజుపెట్టి నం మహారాజులాంటి మీ దుంపతెగ యమధర్మరాజులాంటి ధర్మారావు విషయం వదిలేస్తారు దేనికి? ఐలైక్ యు మోర్ దేన్ హిమ్ మిస్టర్ గురూజీ. ఐ లవ్ యు.. ప్లీజ్ డోన్ట్ డిజ్‌అపాయింట్ మీ!' అని వేడుకుంటే - వెంటనే మంచులా మారిపోయి ఐ టూ లవ్ యు మిస్ దమయంతీ! అనేయటం మిత్రద్రోహం. పాపం అందుకోసమే సానుభూతి కూడా అవుసరం!

ఇన్ని క్వాలిఫికేషన్స్ ఉంచుకుని పెంచుకుని ఎల్లరి సానుభూతినీ పొంది ఆఖరికి గురూజీ పదవిని పొందినవ్యక్తి సామాన్యుడా? అంటే కాదు--కాదు- కాదు. ముమ్మాటికీ కాదు!

గుర్నాథం సిగిరెట్టు ఆఖరి దమ్ముకి వచ్చింది. గురూజీ సిగిరెట్టు ఆష్‌ట్రేలో దాక్కుంది.

'సరే యింతకీ కేశవరావు కేసు విషయాలేమిటో చెప్పు" అన్నాడు గురూజీ ఆసక్తిగ శిష్యాగ్రణిని వీక్షిస్తు. గుర్నాథం మొహంలో ఉషారు తావుచేసుకుంది. సిగిరెట్టు ఆష్‌ట్రేలో ముంచేసి గట్టిగా పీల్చి చెప్పనారంభించాడు.

కేశవరావు బి కామ్‌లో నా క్లాసు మేటు. అప్పట్లో అతనికి నోట్లో నాలిక లేదు కాలేజీ చదువు ముగించుకుని బయటపడి ఉద్యోగాన్వేషణకి బయలుదేరినప్పుడు మనిషికి నాలిక అనేది చాలా అవసరం అని తెలిసొచ్చిందట ఓ రోజున నాకు కనబడి విచారంగా చెప్పాడు విషయం 'వింటున్నా. గురూగారూ నాకో నాణ్యమైన నాలిక

కొనిపెట్టండి అన్నాడు.

నేను — 'చూడు కేశీ! నేనానాడే - మనిద్దరం కాలేజీలో చదివే రోజుల్లోనే నీకో మంచి నాలిక అవసరమనుకున్నా. కానీ నీకు చెబుదామనుకుంటే ఏం బాధ పడతావోనని అనలేదు. ఇప్పుడు పోతే నేను గుర్నాధమేగానీ గురువుని గాలేను. ఆ క్వాలిఫికేషన్సు నాలో ఏమీ లేదు. మా గురూగారు వేరే ఉన్నారు. వారికి నిన్ను పరిచయం చేస్తాను. ముందు పర్మిషన్ తీసుకోవాలనుకో. ఆయన నీ తాత్కాలిక శ్రమ లేకుండా, మరో నాలిక కొనే అవసరం లేకుండా, నీ నాలికనే 'షార్పెన్' చేసి అవసరమైతే ఫైలింగ్ చేసి - దాని కవసరమైన 'షేప్ యిస్తారు' అన్నా.

ఎంత చల్లనిమాట చెప్పావ్ గురూ... ఐసీ గుర్నాథం! అప్పట్లో అలాంటి గురూగార్లు కాలేజీ మొత్తంమీద ఒకరో యిద్దరో ఉండేవాళ్ళు. వారివల్ల విద్యార్థి బృందానికెంత హెల్ప్‌ఫుల్‌గా వుండేది! అలాంటి గురూగార్లు కనిపించక, అంతా డూప్లికేట్సుమయమై, చివరికి వాంటెడ్ గురూజీస్ పేరుతో పత్రికా ప్రకటన యిద్దామనుకుంటున్నాను. ఆపద్బాంధవుడిలా ఆదుకున్నావ్. త్వరలో మీ గురూగారి శిష్యపరమాణువుల్లో నన్నొక ఏటమ్‌'గా ఎన్‌రోల్ చేయించు బాబ్బాబూ.." అంటూ బ్రతిమాలుకున్నాడు.

ఇది శిష్యునికి యింట్రొడక్షన్. ఇక 'ఆ ముఖం' వదిలి అసలు విషయంలోకి దిగు .." అన్నాడు మరో సిగరెట్టు ముట్టించుకుంటూ. 'గురూజీ.

'స్పష్టంగా చెప్పాలంటే కేశవరావు నిరుద్యోగి" అంటూ, తనూ ఓ సిగరెట్టు వెలిగించుకున్నాడు గుర్నాథం.

ప్చ్...కేసులో బలం లేదు. ఇలాంటి కేసులు మనం పట్టం. అయినా నాకు తెలీక అడుగుతాను గుర్నాథం! మనం నిరుద్యోగులమన్న విషయం ఎరుగుదుముకదా? లైఫ్ పోల్సిరిపెల్. అన్నసూత్రం కూడ నీకు తెలుసు..."

గుర్నాథం గలగల నవ్వేడు.

'క్షమించండి గురువుగారూ! యిలా నవ్వటం తప్పే — ఒప్పుకుంటున్నాను. కానీ, నవ్వు ఆపుకోలేకపోయేను. ఎందుకంటే యీ శిష్యుడి గురించి తప్పుగా అర్థం చేసుకున్నందుకు...కేశవరావ్ నిరుద్యోగి అన్నాను. కానీ దీనవాడనలేదు అతనికి పెనుకాలం బోలెడుంది."

గురూజీ ఆశ్చర్యంగా మొహంపెట్టి 'అయితే ఉద్యోగం పురుషలక్షణం సూత్రాన్ని ఆచరిద్దామనుకునే మనిషా ఏమిటి?' అన్నాడు బెంగాలీ పాత్రలాగ.

ఇటీజ్ ఎగ్జాట్లీ రైట్..."

'అయితే ఆలస్యం దేనికి ఎన్‌రోల్ చేసెయ్యి! బైదిబై మనిషిలో మైనర్ గుణాలేమీ లేవుగదా?' అనుమానం వెలిబుచ్చాడు.

"అబ్బే అలాంటివాడు కాదు. ఎక్స్‌ట్రావెగెంట్ పావలా వస్తువుని అర్ధరూపాయికి కొనే బాపతు. అలవాటు వున్న మనిషి."

వైరో! మరి ఎక్కడ కలుద్దాం? అన్నాడు గురూజీ,

"ఎక్కడో దేనికి హోటల్ మనోరమ అండర్ గ్రౌండ్సులో ఆదివారం కలుద్దాం...' అన్నాడు గుర్నాథం.

"అట్నుంచి అటే లీలామహల్‌లో 'చిత్రెయిన్' చూద్దాం..."

'అగ్రీడ్ ." అంటూ షేక్‌హాండ్ యిచ్చి, బై-బై- చెప్పి గాంధీనగరం వైపు వెళ్ళేడు గుర్నాథం

* * *

'నమస్కారం సార్. నన్ను 'కేశవరావు అంటారు ..' అంటూ చేతులు జోడించాడు కేశవరావు.

గురూజీ అతన్ని ఆపాదమస్తకం పరిశీలించి "వెల్ ... గ్లాడ్ టు మీట్ యూ ..." అంటూ హస్తచాలనం చేశాడు. కేశవరావు మొహం సంతోషంతో వెలిగిపోయింది. ఛాతీ పెరిగింది. 'థండిసార్ .. మీ పరిచయమైన సంతోష సమయంలో మన సమావేశానికి రిఫ్రెష్‌మెంటుతో ప్రారంభం పలుకుదాం" అంటూ మనోరమ' లోపలికి దారితీశాడు కేశవరావు.

"ఏ. సి. కెఫ్టామా?" అన్నాడు గుర్నాథంకేసి తిరిగి కేశవరావు.

ఏం గురూగారూ! ఏర్‌కండిషన్ చూస్తారా" అన్నాడు గుర్నాథం.

"ఏర్ కండిషన్ చూట్టం ఏముందోయ్ గుర్నాథం? అది మన కేమన్నా కొత్తా? ఎన్ని మాట్లు మోడరన్ కేఫ్‌లోకి, వెల్‌కంలోకి, ఎస్కిమోకి వెళ్ళాం? అండర్ గ్రౌండుకి వెళ్దాం పదండి," అన్నాడు గురూగారు.

అండర్ గ్రౌండ్ హోటలు అతి విచిత్రంగా అందంగా వుంది. బల్లలు, పరిసరాలు అద్దంలా వున్నాయి. "ఎలావుంది కేశవ్? ఇకనుండీ యిలానే పిలుస్తాను...అభ్యంతరం లేకపోతే'- గురూగారు.

'ఏజ్ యూ ప్లీజ్ గురూగారూ అదే కద బ్యూటీ. మీరు ఎలా పిలిచినా పలుకుతాను. కేశవ

# ఎలిజీ

కుక్క చచ్చిపోయింది!
పాపం! బ్రతికి నన్నాళ్ళు
భవ్ భవ్‌మంటూ రాజకీయాలు మొరిగేది -
అధికారపు కంచాలచుట్టూ
ఆశగా తోకాడిస్తూ తిరిగేది -
నాకు ప్రమోషను కోసం
నీకు "ఎమోషను" కోసం
వాడికి లైసెన్సుకోసం
వీడికి పర్మిటుకోసం
ఆదరాబాదరగా
హైదరాబాదుకు అరిగేది -
(ఖర్చులు మనం భరిస్తేనేం!)
అందరిపనులు చేసిపెట్టేకుక్క
అందినవరకు నింపుకొనే జేబుగలచొక్కా
అవకాశాల ప్రొద్దుతిరుగుడు పూలమొక్క
గవర్నమెంటులో పనులుంది
సాధరా పడేవాళ్ళకు పేగుజుక్క
పాపం! కుక్కచచ్చిపోయింది -
ఎత్తుగా ఉట్టిమీదవున్న
పదవీ పదార్థాలు
ఎక్కడో సామాన్యుడిగుండెల్లో
ఎగిసిరాని యదార్థాలు
రెంటిని దక్కించుకోలేక పాపం
ఎత్తింది త్రిశంకుడిరూపం
అటు పెంపుడుకుక్కగామారి
అధికారం కబళించలేకపోయింది.
ఇటు వూరకుక్కగా మిగిలి
ఊళ్ళోనూ తిరగలేక పోయింది

అందుకనే జీవితమంతా కాకాలతో
అదిరిపోయే శబ్దంగల బాకాలతో
జీవితమంతా లోకుల పనులత్రొక్కిళ్ళతో
భావికి పిసరంత మిగుల్చుకోలేని దుఃఖంతో
కుక్క చచ్చిపోయింది పాపం!
చుక్కరాలిపోయింది పాపం!

పదిమందినీ కూడగట్టుకొని
పల్లకీలు మోసింది మంత్రికి -
ఎందరికో నిచ్చెనవేసింది గాని
తనుమాత్రం మధ్యలోనే
నిలబడింది కుక్క -

అందుకనే కుక్కంటేనాకు
అంతులేని సానుభూతి మిగిలింది
అందుకనే అది చచ్చిపోతే నాకు
అంతులేని దుఃఖం రగిలింది -

కుక్కా! నీవు చచ్చావనే శోకంతో
కుమిలేవాళ్ళు లేరీలోకంలో
నివాళులూ లేవు!
నిట్టూరుపులూ లేవు!
అయినా బాధపడకునేస్తం!
నీలాంటి కుక్కజాతి
నిజం ప్రతిపూట్లో వుంది,
ఇప్పట్లో నీజాతి నశించదని
చెప్పేమాటల్లో నిజాయితీవుంది.

—నాగభైరవ కోటేశ్వరరావు

రావు' అన్నా. 'కేశవ్' అన్నా, 'శవ్' అన్నా, 'కే' అన్నా. 'ఏయ్' అన్నా - ఏమని పిలిచినా పలుకు తాను -" అన్నాడు కేశవ్ ఎంతో భక్తిగా.

'దారికొస్తున్నారు...' అనుకున్నాడు గురూగారు మనస్సులో.

"అఁ... హోటల్ ఎలా ఉందని కదూ అడిగేరు? హోటల్ ఓపెనింగ్ రోజునే విజిటర్‌గా వున్నాను. అంతవరకు మొదటినుంచి గానుకోండి చూట్టం. కాని, అభిప్రాయం అడిగేరు కాబట్టి చెప్పటం సత్యం. 'పహో'గా వుంది! ఈ జిట్ కరెక్టే?"

"దామ్ కరెక్ట్" అన్నాడు 'గుర్నాథం' అందుకుని అంతలో ఆర్డరిచ్చిన సరుకులొచ్చాయి. ఆరగింపు మీద పడ్డారు. ఆమాటా, యీమాటా, చెప్పుకుంటూ నవ్వుంతో, కేరింతంతో ఫలహారం కానిచ్చి 'లీలా మహల్'లోకి దారితీశారు.

"ఇపుడు చెప్పు కేశవ్! నీ ప్రాబ్లమ్ ఏమిటో" అన్నాడు గురూగారు రాఫీగా పడక్కుర్చీలో వాలి పనామా సిగిరెట్టు పొగతో రింగులు సృష్టిస్తూ.

'కేశవ్' చెప్పటానిక్కి సిద్ధపడేవాడిలా గొంతు సవరించుకున్నాడు. "ఈ విశ్వాంతరాళంలో..." అని ఏదో చెప్పబోతుండగా గుర్నాథం అడ్డం తగిలాడు.

"అంత విస్తీర్ణమయిన సమస్య. చర్చ మన కొద్దు కేశవ్."

"ఈ ప్రపంచంలో..."

"నో...నో..."

"నా భరతభూమిలో..."

"సిల్ కమ్‌వాన్...కమాన్ టు ది పాయింట్ అండ్ యువర్ పర్సనల్ మాటర్" గుర్నాథం.

"వెల్! స్పష్టంగా చెప్పేస్తాను. ఉద్యోగం పురుషలక్షణం అని ఎవరో అన్నారుట. అందువల్ల పురుషుంకి ఉద్యోగావసరం ఒహాట్ ఘట్టిగా ఏర్పడిపోయింది. అవసరం వున్నా. లేకపోయినా సరే.

ఇపుడు నాకొచ్చిపడిన చిక్కేమిటంటే, మా మేనమామ కూతురు సుగుణ నేనూ గాఢంగా లవ్ చేసుకున్నాం. కాని పురుషలక్షణం (ఉద్యోగం) లేనంతవరకూ నన్ను పెళ్ళి చేసుకోనంటోంది."

"ఉద్యోగంకోసం యత్నించలేదా?"-గురూజీ.

"నాకు గుమాస్తా ఉద్యోగాలవీ చేయటం యిష్టంలేదు. ఇటీజ్ బిలో డిగ్నిటీ..."

"గుడ్ హెవెన్స్! గుమాస్తా ఉద్యోగంబి. య్యే. వాళ్ళనికూడ కన్నెత్తిచూడని కరువు రోజుల్లోకూడ దాని కర్మకాలి 'బిలోడిగ్నిటీ' అయి కూర్చుందా?" అని విస్తుబోయేడు 'గురూజీ!'

"కాబట్టి నా డిగ్నిటీకి లోపం లేకుండా వుండే వుద్యోగం కావాలి..." అంటూ ముగించేడు 'కేశవ్'.

'గురూజీ' దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు పోజు పెట్టాడు.

"దానికి హెచ్చుగా వుండాలా?" కనుబొమలు ముడిచి అడిగాడు గుర్నాథం. అతనెలాగూ సిఫారసు కోసం ప్రాకులాట్టంలేదని గ్రహించి తర్వాత ఉచిత సలహా యివ్వటానిక్కి సంసిద్ధుడైనాడు గురూజీ.

"దానికి బెంగలేదు! ఏమీరాని సదవి అయినా ఫర్వాలేదు. పేరు ప్రఖ్యాతులు మాత్రం బ్రహ్మాండంగా ఉండాలి."

'గురూజీ' మరో అయిదు నిముషాలు తీవ్రంగా యోచించాడు.

"హేవీ‌దేస్! తట్టింది అయిడియా!" సంతోషంగా అరిచాడు గురూజీ.

"చెప్పెయ్యండి మరిత్వరగా?" అన్నాడు 'కేశవ్' సస్పెన్సు భరించలేక.

"సమ్మోడీ అదాయం ఉండేను. కాని, లక్షలాది ప్రజలకు అబ్బని అదృష్టం పడుతుంది. ప్రతి వారపత్రికలోనూ పేరుపడుతుంది. కలికాలపు దేవతలతో సందర్శన. సంభాషణ భాగ్యం అబ్బుతుంది."

'కేశవ్' ఆనందంతో బెలూన్‌లాగా ఉబ్బిపోయేడు.

"చెప్పండి గురూజీ. ఆలస్యంచెయ్యకండి" వేగిరపడ్డాడు.

'గురూజీ' మందస్మితంచేసి "అగునాయనా! అంతవేగిరపడితే ఎలా? నిదానం ప్రధానం అన్నారు." అంటూ అనునయించేడు.

"ఆలస్యం అమృతంవిషం అనికూడా అన్నారు గురూజీ." ఆ విషయాన్ని ఎక్కడ వాయిదా వేస్తాడోనన్న భయంకొద్దీ 'యిద'యి పోతున్నాడు 'కేశవ్.'

గుర్నాథానికి అప్పుడే విషయం కొంత గ్రాహ్యమైంది. వెంటనే తన పాత్ర ఆరంభించాడు. "చూడు కేశ్! నువ్వు అలా అవసరపడితే పనులు చెడిపోగలవ్. దేవుణ్ణి నమ్మకపోతే వరం ఎలా లభించదో, గురూజీని నమ్మకపోయినా అంతే. కాబట్టి, విషయాన్ని రేపటికి వాయిదావేసి మొదట ఆత్మారాముణ్ణి ఆనందపడద్దాం లేవండి.." అంటూ లేనూ లేచాడు.

"పాకెట్ చింత అక్కర్లేదు కేశవ్. ఇవేళ బిల్లు నాది." అన్నాడు గురూజీ.

"నన్నలా కించపరచకండి గురూజీ. నేను మీ ప్రక్కనుండగా మీరు బిల్లు చెల్లిస్తే, తెలంగాణా విడిపోయినంత ఒట్టు." అన్నాడు కేశవ్.

గురూజీ మరేమీ అభ్యంతరం చెప్పలేదు. ముగ్గురూ గవర్నర్‌పేట్ సెంటర్లో కెళ్ళారు.

* * *

"బట్స్ గుడ్! లక్షీగా వున్నా విప్పుడు. ఏదీ? నేనే ప్రముఖ సినీతార కె. ఆర్. విజయ అనుకుని ఇంటర్వ్యూ తీసుకో.." అన్నాడు గురూజీ. తర్ఫీదు ఎంతవరకు ఫలించిందో చూడామని.

గొంతు సవరించుకున్నాడు. చేతిలోషార్టుహేండ్ బుక్, పెన్సిలూ వున్నాయి. ప్రశ్నలు ముందేరాయబడి వున్నాయి. జవాబుకి జాగా వదిలివేయబడి వుంది. నీట్‌గా డ్రెస్ చేసుకుని వున్నాడు కేశవ్..

"నమస్కారమండీ. నేను 'జనముఖి' వారపత్రిక సినీ విలేకర్ని. మా పాఠకుల పుత్సాహాన్ని పురస్కరించుకుని మీతో ఇంటర్వ్యూజరపటానికి వచ్చేను.." ఆగి రెస్పాన్సుకోసం చూసేడు. గురూజీ "గోహెడ్" అన్నట్లు మందహాసంతో తల వంకించేడు.

'గుర్నాథం' ఉన్నట్టుండి గొంతు ఎత్తేడు. "ఎక్స్యూజ్‌మీ. గురూజీ సేపటికి యిన్స్పిరేషన్ కలగటానికి అతని ప్రశ్నలకి నేను సమాధానాలిస్తాను. సరేనా?"

"ఆల్‌రైట్" అన్నాడు గురూజీ.

"నో. కంటిన్యూ..." అన్నాడు గుర్నాథం.

కేశవ్ —

"మీకు తెలుగు చలిత్రమ మీద నున్న అభిప్రాయం ఏమిటి?"

"మంచి టేస్ట్ ఉన్నాయి. ఆత్మీయంగా. కరివిడిగా వుంటాడు". (గుర్నాథం) మీరీ భాషను యింత సులభంగా యెలా నేర్చుకోగలిగారు? సినీ పరిశ్రమలో కృషి. అదృష్టంవుంటే ఉపాధ్యాయుండవు"

"మీకే కూర అంటే యిష్టం? ఏ పచ్చడి యిష్టం? మా గోంగూర తిన్నారా ఎప్పుడైనా? ఎలా ఉంది మీకు?"

"నాకు చెమ్మీన్ చేపకూర చాలా యిష్టం. టొమాటో చెట్నీ ఆప్యాయంగా తింటాను. కానీ, మీ గోంగూర పచ్చడి...మైగాడ్ చాలా దారం..." అంటూ అభినయించేడు గుర్నాథం.

పొట్ట చెక్కలయ్యేలా నవ్వేసారు గురూజీ, కేశవ్.

"డట్సాల్ ఫర్‌డిడే. బెస్ట్ ఆఫ్ లక్ విష్యూ. సువ్వొలోజున పెద్దజర్నలిస్టువైపోతావ్. మద్రాసులో మకాం వేస్తావ్. మోహనకుమార్‌లాగా ఓనాడు 'జాక్‌పాట్' కొట్టేస్తావ్. ఎటొచ్చీ మమల్ని మర్చిపోకు. మా ఎడ్రసు జ్ఞాపకం రాకపోతే, "వాంటెడ్ గురూజీ!" అంటూ ఓ ప్రకటనయిచ్చి క్రింద నీఅడ్రసువేయిప్పు. రెక్కలుగట్టుకువాలతాం" అన్నారు గురూజీ.

"థాంక్స్ ఏమిలియన్ గురూజీ!" అన్నాడు కృతజ్ఞతతో 'కేశవ్.'

* * *

"కేశవ్‌కి పెళ్లై అవుతే యిద్దరు పిల్లలట కూడాను." అన్నాడు గుర్నాథం రైల్లోనుంచి బైటికిచూస్తూ చెట్లూ, చేమలు, టెలిగ్రాఫ్‌స్తంభాలూ వెనక్కిపరిగెడుతున్నాయ్. రైలు 'మద్రాసు'వైపు దూసుకుపోతోంది. ('కేశవ్' యిపుడు ప్రొడ్యూసర్! ఆమధ్య పేపర్లో అతని జీవితసంగ్రహం పడింది!)

"ఇంతకీ నీ బాధ ఏమిటి గుర్నాథం? మీ నాన్న కోరినకట్నం రాలేదని నీపెళ్ళి ఆగిపోయిందనేనా? డోన్ట్‌వర్రీ. వేసేద్దాం దానికోప్లాను."

ప్లానుకాదు - ప్రణాళిక!" అంటూ నణిగేడు గుర్నాథం.

అది 'గురూజీ'కి విన్పించలేదు. వారిదృష్టి పేపరులో ఓ ప్రకటనమీద వుంది. హెడ్డింగ్ - "వాంటెడ్ గురూజీ!"

★

Edited, Printed and Published by Maddukuri Chandrasekhara Rao, at Swatantra Art Printers, Vijayawada-